అబద్ధాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్

- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ
- వేములవాడలోని చల్మెడ నివాసంలో బీఆర్ఎస్ నిరసన

వేములవాడ, మే 16: అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు గురువారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నదని ఆరోపించారు. రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని చెప్పారు. రైతు పండించిన అన్ని రకాల ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని, వడగళ్లతో నష్టపోయిన రైతులకు 25 వేలు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీని చేపట్టి ఎకరాకు రూ.15 వేలు రైతుబంధు కూడా చెల్లించాలని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎప్పటికప్పుడు ఎండగట్టడంతోపాటు రైతుల పక్షాన నిలబడతామని స్పష్టం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవ రెడ్డి, మండలాధ్యక్షులు గొస్కుల రవి, మల్యాల దేవయ్య, దయ్యాల కమలాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, సెస్ డైరెక్టర్ గంగరాజు, సహకార సంఘాల అధ్యక్షులు ఏనుగు తిరుపతి రెడ్డి, బండ నరసయ్య యాదవ్, రామ్మోహన్‌రావు, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, నాయకులు గడ్డం హన్మాండ్లు , భైరగోని రమేశ్, కమలాకర్ రెడ్డి, చీటి రాధాకిషన్ రావు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, గజ్జల రమేశ్, సయ్యద్ బాబా, లిక్కిడి మహేందర్, సందీప్, అప్రోజ్, గుండెకారుల నరేశ్ ఉన్నారు.

వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నిరసన తెలుపుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, నాయకులు

రూ.500 బోనస్ ఇచ్చేవరకు ఉద్యమం

- రైతుల పక్షాన బరాబర్ కొట్లాడుతాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్లటౌన్, మే 16: రైతులు పండించిన క్వింటాల్ ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చేవరకు ఉద్యమిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య స్పష్టం చేశారు. రైతాంగానికి వెన్నుదన్నుగా బీఆర్ఎస్ బరాబర్ కొట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య విలేకరులతో మాట్లాడుతూ, అబద్ధపు హామీలతో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతు బంధు స్థానంలో రూ.15వేలు రైతు భరోసా అందిస్తానని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. కొనుగోళ్లు నిలిచిపోయి రైతుల ధాన్యం రోడ్లపైనే ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ పేరుతో బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మాటమార్చడం విడ్డూరంగా ఉందన్నారు. చార్ సౌ బీస్ హామీలు ఇచ్చి చార్‌సౌబీస్ వ్యక్తిగా నిలిచిపోయాడన్నారు. పంటకు గిట్టుబాటు ధరతోపాటు, అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందించేదాకా బీఆర్ఎస్ రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద ఏర్పడిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిరంతర ప్రణాళికలు రూపొందించి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే రాష్ట్రాన్ని కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. రైతుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీలు జనగామ శరత్‌రావు, పడిగెల మానస, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బొంపల్లి సురేందర్‌రావు, గజభీంకార్ రాజన్న, కొమ్ము బాలయ్య, గుగులోతు సురేష్‌నాయక్, అందె సుభాష్, కొండ రమేశ్ గౌడ్, వెంగళ శ్రీనివాస్, కల్లూరి రాజు, పందిళ్ల పరశురాములు, కోడి అంతయ్య, ఎలుక వెంకన్న పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సస్పెన్షన్

రుద్రంగి, మే 16: మండలంలోని బడి తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త గుగులోత్ నరేశ్‌నాయక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుందన్నారు. బడి తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త గుగులోత్ నరేశ్‌నాయక్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నందున బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు లడ్డునూరి తిరుపతి, S/o. కిష్టయ్య, నారాయణపూర్ గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం భాగం, దీని యొక్క విస్తీర్ణం: 161.33 చ॥గ॥, మరియు దీని యొక్క సర్వే నెం. 640A, సాయిబాబా టెంపుల్ రోడ్డు, ఎల్లారెడ్డిపేట గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 16-05-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1, వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Peddolla Raju, S/o. Rajaiah, H.No. 7-20/1, Nizamabad V/o Konaraopet Mandal, Rajanna Sircilla Dist. my surname was changed as Thallapally Raju S/o Rajaiah.

NTK-311464

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సిరిసిల్ల టౌన్ : జలమయమైన సిరిసిల్లలోని సంజీవయ్యనగర్ రోడ్డు

అకాల వర్షం.. ఆగమాగం

- తడిసిన ధాన్యం
- ఈదురుగాలులకు విరిగి పడిన చెట్లు

సిరిసిల్ల టౌన్, మే 16: జిల్లాలో పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. సిరిసిల్ల పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. స్థానిక పాత బస్టాండ్, సంజీవయ్యనగర్ ప్రాంతంలో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ అధికారులు స్పందించి వర్షాకాలానికి ముందే వరద ప్రభావిత ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బోయినపల్లి,మే 16: బోయినపల్లి మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. కళ్లాల్లో, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. అదే విధంగా మామిడి తోటల్లోని మామిడి కాయలు రాలిపోయాయి. బోయినపల్లి నుంచి దేశాయిపల్లి మీదుగా కొదురుపాక వెళ్లే ప్రధాన రహదారిలోని రోడ్డు పక్కన ఉన్న చెట్లు కూలిపోగా, చెట్ల మండలు విరిగి రహదారిపై పడగా రాకపోకలు నిలిచి పోయాయి. అదే విధంగా మర్లపేట, తడగొండ రహదారిలో చెట్లు విరిగిపడగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దేశాయిపల్లి గ్రామస్తులు విరిగి పడిన చెట్ల కొమ్మలను తొలిగించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోగా సెస్ అధికారులు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఎల్లారెడ్డిపేట, మే 16: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. పలు గ్రామాల్లో ఈదురు గాలులకు చెట్లు విరిగిపడగా ఇళ్లపై కప్పిన రేకులు ఎగిరిపడ్డాయి.

చందుర్తి, మే 16: మండల కేంద్రంలోపాటు పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం రాశుల కిందకు నీరు చేరింది. కాంటాలు వేసిన ధాన్యం బస్తాలు పాక్షికంగా తడిసిపోయాయి. గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో వందకు పైగా ధాన్యపు రాశులున్నాయి. వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాలు వేయలేదు. అధికారులు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

చందుర్తి : ఆసిరెడ్డిపల్లెలో కళ్లంలో తడిసిన ధాన్యం

సిరిసిల్ల రూరల్ మండలం తుర్కాషీకాలనీలో ఇంటిపై పడిన చెట్టు

నిరసన దీక్షలకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, మే 16 : జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ముస్తాబాద్ నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లామని ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. తరలిన వారిలో ఎంపీపీ జనగామ శరత్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బొంపెల్లి సురేందర్‌రావు, విజయరామారావు, కొమ్ము బాలయ్య, సంతోష్‌గౌడ్, ఈసరి కృష్ణ, కట్ట బాపురావు, రామంచ్రం గౌడ్, సతీశ్ చందర్‌రావు, పద్మారెడ్డి, దమ్మ రవీందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

చందుర్తి, మే 16 : వేములవాడలోని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఇంటిలో చేపట్టిన నిరసన దీక్షకు చందుర్తి మండల బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో మాజీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మరాటి మల్లిక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు దుమ్మ అంజయ్య, భైరగోని రమేశ్, బత్తుల కమలాకర్, రమేశ్, నగేశ్, తిరుపతి, రాజు, లచ్చిరెడ్డి రాజయ్య, తిరుపతి, వేణు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాదు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు

ఎల్లారెడ్డిపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, మే 16: ఇటీవల జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణ హరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే తీర్పు ఇవ్వబోతున్నారని చెప్పారు. రైతుల విషయంలో ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్‌కు పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, అందె సుభాశ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి ఉన్నారు.

పిచ్చి కుక్కల స్వైరవిహారం

- ఇద్దరు చిన్నారులపై దాడి

సిరిసిల్ల టౌన్, మే 16: జిల్లా కేంద్రంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గురువారం జిల్లా కేంద్రంలోని బీవైనగర్‌లో ఒకేరోజు ఇద్దరు చిన్నారులను గాయపరిచాయి. స్థానిక బీవైనగర్‌కు చెందిన ఆద్య (6)తోపాటు అదే కాలనీకి చెందిన లిమ్స్ (9) బాబుపై దాడి చేశాయి. తీవ్రగాయాలైన చిన్నారులను కుటుంబ సభ్యులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా కనీస స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ యంత్రాంగం స్పందించి కుక్కలను నివారించాలని కోరుతున్నారు.

చల్ల ప్యాకెట్ల పంపిణీ

ఇల్లంతకుంట, మే 16 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న చలివేంద్రంలో బీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, మండల యువజన సంఘాల అధ్యక్షుడు బెంద్రం తిరుపతి రెడ్డి గురువారం ప్రజలకు చల్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఇక్కడ బండారి రాజు, గజ్జెల శ్రీకాంత్, ప్రసన్న, శ్రీనివాస్, మహేందర్ ఉన్నారు.

గుండెపోటుతో హమాలీ మృతి

వెల్గటూర్, మే 16: ధాన్యం తూకం వేస్తుండగా హమాలీ గుండెపోటుతో అక్కడి కక్కడే మృతి చెందిన ఘటన ముత్తునూర్‌లో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామానికి చెందిన మొకెనపల్లి రాజయ్య (50) గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో హమాలీ పని చేస్తున్నాడు. గురువారం ఉదయం ధాన్యం బస్తాలు ట్రాక్టర్‌లో లోడ్ చేస్తుండగా ఒక్కసారి కింద పడిపోయాడు. తోటి కార్మికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. ఆలోపు ఆటోలో దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో 108 సిబ్బంది వచ్చి పరీక్షించారు. అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కాగా, రాజయ్య తన వరి ధాన్యం కేంద్రంలో పోసి 15 రోజులు దాటినా ఇప్పటికీ తూకం వేయలేదని కుటుంబసభ్యులు తెలిపారు.

అసంక్రమిత వ్యాధులపై అవగాహన

వెల్గటూర్, మే 16: వెల్గటూర్, అంబారిపేట పీహెచ్‌సీలో అసంక్రమిత అసంక్రమిత వ్యాధులపై సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పీలకు అవగాహన కల్పించారు. అనంతరం అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్, డాక్టర్ లవకుమార్, ట్రైనింగ్ అధికారులు మురళి, సుమన్, సీహెచ్‌వో జగన్నాథం, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, పాల్గొన్నారు.

యారన్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలి

- కార్మికులకు యారన్ సబ్సిడీ డబ్బులను అందించాలి
- సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ

సిరిసిల్ల రూరల్, మే 16: కార్మికులకు అందించే పది శాతం యారన్ సబ్సిడీని యథావిధిగా కొనసాగించాలని, డబ్బులను వెంటనే కార్మికులకు చెల్లించాలని సీఐటీయూ పవర్ లూం వర్కర్స్ యూనియర్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్ పార్క్‌లో గురువారం టెక్స్‌టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు కూచన శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2022-23 సంవత్సరంలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరల బ్లాజ్ పీస్ వస్త్రానికి సంబంధించి కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీ తగ్గింపు విషయంపై చర్చించామన్నారు. యారన్ సబ్సిడీ డబ్బులను గతంలో ఇచ్చిన విధంగా ప్రభుత్వం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులందరితో హైదరాబాద్‌లోని చేనేత జౌళిశాఖ కమిషన్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు అన్నల్ దాస్ గణేశ్, టెక్స్‌టైల్ పార్క్ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, ఆడెపు శుభశేఖర్, రాజమల్లు, శ్రీనివాస్, రవి, నరేశ్, శ్రీకాంత్, వెంకటేశ్, సంపత్, ఆంజనేయులు, రాజశేఖర్, రమేశ్, రాజు, శంకర్, అంబదాస్ టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులతో కలిసి నినదిస్తున్న జిల్లా అధ్యక్షుడు కోడం రమణ

విద్యార్థులకు సన్మానం

నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ప్రవీణ్

వేములవాడ రూరల్, మే 16: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉత్తమ జీపీఏ సాధించిన జోగం సహస్ర, దాసరి ధనలక్ష్మి, మొర్ర వెన్నల సన్మానించామన్నారు. ఇక్కడ ఫౌండేషన్ చైర్మన్ రోమాల ప్రవీణ్, వకుళాభరణం శ్రీనివాస్, పాలకుర్తి పరశురాములు, సామల్ల కమలాకర్, తిరుపతి, స్వామి, దుబ్బయ్య, భాస్కర్ ఉన్నారు.

వేతన సవరణ కమిటీ రాష్ట్ర చైర్మన్‌తో సమీక్ష

జగిత్యాల టౌన్, మే 16: హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో వేతన సవరణ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎన్ శివశంకర్‌తో రాష్ట్ర పీఆర్‌టీయూ నాయకులతో కలిసి సమావేశమైనట్లు జగిత్యాల నాయకులు తెలిపారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు అన్ని యాజమాన్యాల్లోని వివిధ విద్యా సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, పెన్షనర్స్‌కు సంబంధించిన వేతన సవరణ, తదితర అంశాలపై చర్చించి పీఆర్సీ నివేదికలో పొందుపర్చాలని రాష్ట్ర, జిల్లా నాయకులు కోరినట్లు పేర్కొన్నారు. సమావేశంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మంచిరెడ్డి అనంతరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గార్ల పాటి ఉమాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పర్వతి సత్యనారాయణ, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

వేతన సవరణ కమిటీ రాష్ట్ర చైర్మన్ శివశంకర్‌కు వినతి పత్రం ఇస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఓపెన్ యాక్షన్ ద్వారా మామిడి కాయల కొనుగోలు

జగిత్యాల టౌన్, మే 16: జగిత్యాల మామిడి మార్కెట్‌లో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు వ్యాపారులు ఓపెన్ యాక్షన్ ప్రక్రియను ప్రారంభించారు. గతంలో మామిడి వ్యాపారులు ఇతర రాష్ట్రాల వ్యాపారులతో కలిసి సిండికేట్ అయి వ్యాపారం చేసేవారు. దీంతో రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో వచ్చిన రేటుకు అమ్ముకొని పోయే పరిస్థితులు ఉండేవి. కలెక్టర్ ఆదేశాల మేరకు నాగ్‌పూర్ మార్కెట్ తరహాలో మామిడి మార్కెట్‌లో ఓపెన్ యాక్షన్ నిర్వహిస్తున్నారు. మామిడి మార్కెట్ అధికారులు రైతులకు, వ్యాపారులకు ఓపెన్ యాక్షన్‌పై అవగాహన కల్పించడానికి సూచనలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కోరుట్ల, మే 16: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో నివాసం ఉంటున్న ఇందూరి నరసింహచారి (25) ఈనెల 14న యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కాగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి తండ్రి వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భూ సేకరణ పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష

కలెక్టరేట్, మే 16 : కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి భూ సేకరణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం భూ సేకరణ పనులు, ఇతర అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ నిర్మాణానికి జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ, అనుపురం, కొడుముంజ, నాంపల్లిలో ఇంకా భూ సేకరణ చేయాల్సి ఉందని వివరించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, డీఎఫ్‌వో బాలామణి, రైల్వే శాఖ సీతః, సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, ఏడీ సర్వే శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ, ఉద్యానవన, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు

కలెక్టరేట్, మే 16 : స్వయం ఉపాధి ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి అధికారులు సంపూర్ణ తోడ్పాటు అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ తన చాంబర్‌లో స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, నూతన ఆలోచనలతో మహిళలు వివిధ రకాల వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందజేయాలన్నారు. నూతన వ్యాపారాలు ప్రారంభించేలా మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న వ్యాపార అవకాశాలు ఉపాధి మార్గాల సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పీ గౌతమి, రాష్ట్ర మెప్మా కోఆర్డినేటర్లు పద్మ, ప్రమోద్ కుమార్, శరత్, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేశ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా మందుల విక్రయం

కోరుట్ల, మే 16: లైసెన్స్ లేకుండా మందులు నిల్వచేసి విక్రయించిన నిందితుడికి ఏడాది జైలు శిక్ష, రూ.50 వేల జరిమానా విధిస్తూ గురువారం కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణానికి చెందిన రామ్మోహన్ అనుమతి లేకుండా మందులు నిల్వ చేసి అమ్ముతున్నాడనే సమాచారంతో 2015, ఏప్రిల్‌లో ఔషధ నియంత్రణ అధికారులు పట్టణంలోని శ్రీరామ క్లినిక్‌పై దాడులు చేశారు. ఈ దాడుల్లో పలు రకాల అల్లోపతిక్ మందులను సీజ్ చేసిన అధికారులు కేసు నమోదు చేసి కోర్టులో ఫిర్యా